జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

మంగళవారం, జూన్ 30, 2026







## పజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలు ప్రశంసనీయం




-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిరంతర ప్రక్రియ
-ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి
-ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలి
-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు అద్భుతంగా కొనసాగుతున్నాయి
-లబ్ధిదారుల ఆనందమే ఇందిరమ్మ పథకానికి నిదర్శనం
-మీడియా సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి షఫీయుల్లా

# పల్లెల్లో జోరందుకున్న ఓటర్ జాబితా సర్వే





కొల్లాపూర్ జూన్ 29 ప్రజా జ్యోతి
ఓటరు జాబితాలో సార్ ప్రక్రియలో ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలి ఆధార్ ఒక గుర్తింపు పత్రము అయినప్పటికీ అది ఎప్పటికీ ఆధారాలు కాదు, ఎన్నికల సంఘం సూచించిన ఇతర గుర్తింపు వయసు మారారాలను కూడా సమర్పించుకోవాలి. అందులో తమ పేరు వయస్సు చిరునామా కుటుంబ వివరాలను ధ్రువీకరించాలి అవసరమైన గుర్తింపు నివాస ఆధారాలు జతచేయాలి. ఒక నియోజకవర్గం నుంచి మరో చోటికి మారినవారు కొత్త చిరునామాలో ఓటరుగా నమోదు కావడానికి ఫారం-6 సమర్పించాలి. పేరు, వయస్సు, ఫొటో, లింగం, బంధుత్వం, చిరునామాలో తప్పులుంటే సరిచేసేందుకు ఫారం-8 సమర్పించాలి. మరణించిన, శాశ్వతంగా వేరే ప్రాంతానికి వలసపోయినవారి పేర్లను తొలగించేందుకు ఫారం-7 సమర్పించాలి. దాంతోపాటు మరణ ధ్రువీకరణ పత్రం, ఇతర ఆధారాలు ఇవ్వాల్సి రావచ్చు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే తగిన ఆధారాలతో ఫారం-6 సమర్పించాలి.
బీఎల్‌వోలు ఇంటికి వచ్చి ఫారం ఇవ్వకపోతే ఏంచేయాలి.సంబంధిత బీఎల్‌వో, ఈఆర్‌వో, ఏఈఆర్ వో కార్యాలయాన్ని సంప్రదించి ఫారం పొందవచ్చు. ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిన ఆన్‌లైన్ విధానాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు.
సర్ ప్రక్రియలో ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలా.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసి సేకరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



## ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తప్పనిసరిగా పెరగాలి

నారాయణ పేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



# పజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలు ప్రశంసనీయం

నాగర్ కర్నూల్ : జూన్ 29 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన పనితీరుకనబరుస్తోందని జిల్లా ప్రత్యేక అధికారి,రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి,సంక్షేమ శాఖ కమిష్నర్ షఫీయుల్లా ప్రశంసించారు.ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి ఫలాలను వేగంగా అందిస్తోందని అన్నారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయంతో కలిసి మీడియా సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి షఫీయుల్లా మాట్లాడుతూప్రభుత్వం ప్రజలకు సమర్థవంతమైన పాలనను అందించేందుకు,సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేసేందుకు,అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచన ప్రణాళిక వినూత్న కార్యక్రమమని,ఈ కార్యక్రమంద్వారా ప్రభుత్వ శాఖలమధ్య సమన్వయం పెరిగి ప్రజలకు సేవలు వేగంగా అందుతున్నాయన్నారు.
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద జిల్లా వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించిన అనంతరం తనకు ఎంతో సంతృప్తి కల్గిందని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ నాయకత్వంలో జిల్లా అధికారులుసమష్టిగా విధులునిర్వహించి నిర్దేశించిన లక్ష్యాన్నిసమర్థవంతంగా అమలుచేస్తున్నారని,జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కూడ కార్యక్రమాలను,శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహిస్తున్నందున అభివృద్ధి కార్యక్రమాలు ఆటంకాలు లేకుండా కొనసాగుతున్నాయని నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు తీరు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా ఉందని,ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా కలెక్టర్ నాయకత్వంలో అధికారులు గ్రామస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు అభినందనీయమని అన్నారు.ఈ రోజువెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామాన్ని సందర్శించి అక్కడ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి గృహ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్నామని, సొంత ఇంటి కల సాకారమవుతున్న ఆనందంతో లబ్ధిదారులు వ్యక్తంచేసిన సంతోషం తనను ఎంతో ఆనందానికి గురి చేసిందని,ప్రభుత్వంపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకమే నిదర్శనమని,ఇందిరమ్మ పథకం పేదల జీవితాల్లో వెలుగు నింపుతూ,శాశ్వత నివాసం కల్పించే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అత్యంత గొప్ప సంక్షేమ కార్యక్రమమని ఆయన అన్నారు.జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా,నాణ్యతా ప్రమాణాలతో కొనసాగుతుండటం సంతోషకరమని అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించడం వల్ల పనులు వేగంగా పూర్తవుతున్నాయన్నారు.
సంక్షేమ పథకాల అమలులో నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు.రైతులు, మహిళలు,విద్యార్థులు,వృద్ధులు,దివ్యాంగులు, పేద కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా వారికి చేరుతున్నాయన్నారు.ప్రభుత్వ సేవలు ఆలస్యం కాకుండా ప్రజలకు అందించేందుకు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తోందని,ప్రత్యేక అధికారిగా ప్రతి నెలా నాగర్‌కర్నూల్ జిల్లాను సందర్శించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు,సంక్షేమ పథకాల పురోగతి, అభివృద్ధిపనుల స్థితిగతులపై నివేదిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి సమర్పిస్తామని,ఎక్కడైనా లోపాలు,జాప్యాలు కనిపిస్తే వెంటనే వాటిని సరిదిద్దేందుకు అధికారులకు సూచనలు ఇస్తామని అన్నారు.ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా,ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని ప్రజల సంక్షేమం,గ్రామీణాభివృద్ధి,పారదర్శకపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి ప్రభుత్వ శాఖ జవాబుదారీతనంతో పనిచేసి ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని,కలెక్టర్,పోలీసు సూపరింటెండెంట్,అధికారులు ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ నాగర్
కర్నూల్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ్ సహాయం,జిల్లా అధికారులు, ప్రజా సంబంధ శాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు,ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా
ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా

# పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఎన్నికల అధికారులను ఆదేశించారు.
సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిపై దిశానిర్దేశం చేశారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు త్వరితగతిన పంపిణీ చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తిగా నింపిన ఫారాలను అవసరమైన వివరాలతో సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తనకు అందిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి తప్పనిసరిగా బీఎల్‌వోకు అందజేయాలని, తద్వారా తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు అందజేసి తిరిగి స్వీకరించాలని, విధుల నిర్వహణ సమయంలో తప్పనిసరిగా ఐడీ కార్డు, టీ-షర్టు, క్యాప్ ధరించాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ఫారంలో ఓటరు ఫోటో, సంతకం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, నిర్ణీత గడువులోగా ఫారాల పంపిణీ, సేకరణ పూర్తిచేయాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్డీఓ నవీన్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరాం నాయక్, ఎన్నికల డీటీ జాఫర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి ఎంపీడీవోగా సుదర్శన్ బాధ్యతల స్వీకారం

వడ్డేపల్లి జూన్ 29(ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా వడ్డేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సుదర్శన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు ఆయన కొత్తకోట మండల పంచాయతీ అధికారిగా (ఎంపీవో) విధులు నిర్వహించారు.పదోన్నతి లభించడంతో వడ్డేపల్లి ఎంపీడీవోగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ అధికారులు,సిబ్బందితో సమావేశమై మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవో సుదర్శన్‌కు పూలమాలలు వేసి,శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ, మండల అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన మాజీ ఎంపీడీవో రామకృష్ణ,ఏపీవో అనిల్‌కుమార్,జూలెకల్ సర్పంచ్ హెచ్.రాజు,కార్యాలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల్లో జోరందుకున్న ఓటర్ జాబితా సర్వే

ఆధార్ ఒక గుర్తింపు పత్రం అయినప్పటికీ అదిఒక్కటే ఆధారం కాదు. ఎన్నికల సంఘం సూచించిన ఇతర గుర్తింపు, వయస్సు, నివాస ఆధారాలను కూడా సమర్పించవచ్చు.
పల్లెల్లో జోరందుకున్న సర్వే
సర్ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో వేగం పుంజుకుంది. పట్టణ ప్రాంతాల్లో ఇంకా మందకొడిగానే సాగుతోంది. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ పత్రాలను బీఎల్ వోలు పంపిణీ చేసినట్లు మండల కేంద్రంలో గ్రామాలలో తెలిపారు.అయితే చాలాచోట్ల ఎన్యుమరేషన్ పత్రాలను బీఎల్‌వోలకు బదులుగా రాజకీయ పార్టీల ప్రతినిధులుగా నియమితులైన బీఎల్ఏలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసుకున్న అవకాశాలు ఉన్నాయి.
బీఎల్‌వోల ప్రమేయం లేకుండా బీఎల్ఏలు ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేయొద్దని ఎలక్షన్ కమిషనర్ అధికారి ఆదేశాలు ఉన్నాయి.
సర్ సర్వేలో పాల్గొంటున్న అధికారులకు రెగ్యులర్ విధులను అప్పగించొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో పాల్గొంటున్న ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎలక్షన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, బూత్ స్థాయి సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలకు ఎలాంటి రెగ్యులర్ విధులు అప్పగించవద్దని సూచించారు. వారిని బదిలీ కూడా చేయరాదని స్పష్టంచేశారు. ఒకవేళ ఏ అధికారిని అయినా సర్ విధుల నుంచి మినహాయించాలంటే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. కొన్ని గ్రామాలలో గుర్తింపు కార్డులు లేవు ఓటర్ కార్డులు లేవు తల్లిదండ్రుల ఎన్నికల గుర్తింపు కార్డు ఇప్పటికీ ఎక్కడ నుండి తేవాలని ఓటరు ప్రశ్నిస్తున్నారు, 2002 ఓటరు జాబితాలో ఉన్నవారికి ప్రస్తుత జాబితాలో ఉన్నవారికి ఒకే పొరాణిస్తున్నారు వాటిలోని వివరాలు పూర్తి ఫిలప్ చేయడానికి చాలా తిప్పలు పడుతున్న ఓటర్లు. రాజకీయ నాయకులు గ్రామాలలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలి. బిఎల్ఓ ను ఇబ్బంది కలుగకుండా చూసుకున్న బాధ్యత బిఎల్ఏ కు తప్పనిసరిగా ఉంటుందని ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న మండలాల గ్రామాల మున్సిపల్ పట్టణాల ప్రాంతంలో ఓటర్ జాబితా సర్వే చేస్తున్న బిఎల్ఓ లు. అనంతరం అంగనవాడి ఉద్యోగంలో విధుల్లో ఒత్తిడి కలిపించకుండా ఉండాలని ఎలక్షన్ కమిషనర్ ఆయా శాఖల అధికారులకు పై అధికారులకు ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ సమాచారం ఉన్నది. అంగన్వాడి కార్యకర్తలు విధులు నిర్వహించుకుంటూ మళ్లీ అదనంగా బిఎల్ఓ ఓటర్ జాబితా సవరణల ప్రక్రియను గ్రామాలలో సరి చేసుకుంటూ రెండు విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వము గుర్తించాలని అంగన్వాడి కార్యకర్తలు ఆవేదనలు వ్యక్తం చేశారు. మాకు ప్రభుత్వము శాలరీలను పెంచుతామన్నారు శాలరీని నాటి నుంచి నేటి వరకు పెంచలేదు అని ప్రభుత్వంపై అంగన్వాడి కార్యకర్తలు ధ్వజమెత్తారు, కొల్లాపూర్ తాలూకాలో ఉన్నటువంటి అంగనవాడి కార్యకర్తల ఆవేదనలు ప్రభుత్వానికి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలకు శాలరీలు పెంచుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

## ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తప్పనిసరిగా పెరగాలి

నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు (జుఅతీశీశ్రీ‌ఎవత్) తప్పనిసరిగా పెరగాలని, ప్రతి అర్హత గల బాల బాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరేలా మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.
జిల్లాలో విద్యాశాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ భవిత కేంద్రాల నిర్వహణను మరింత బలోపేతం చేసి, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీని పూర్తిచేయడంతో పాటు, వాటి పంపిణీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో జాప్యానికి గల కారణాలను తెలుసుకొని, నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఎంఈఓలను బాధ్యులను చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు.గతంలో కలెక్టర్ నిధులతో మంజూరై పెండింగ్‌లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనుల వివరాలను వెంటనే సేకరించి, ఇంజినీరింగ్ విభాగం ద్వారా ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ని నిధులు కేటాయించారు? ఎన్ని పనులు పూర్తి అయ్యాయి? ఇంకా ఎన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయి? బిల్లులు మంజూరైనా చేయని పనులు ఎన్ని ఉన్నాయో పూర్తి వివరాలతో తనకు నివేదిక తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు.
ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎం. గోవిందరాజులు, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జున రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ జల్ లక్ష్య సాధనకు గ్రామస్థులు ముందుకు రావాలి

### యంగంపల్లి గ్రామ సర్పంచ్ వి. కొండల్ రావు జల జీవన్ మిషన్ సురక్షిత త్రాగునీటిపై యంగంపల్లి గ్రామములో అవగాహన కార్యక్రమం



**నాగర్ కర్నూల్ జూన్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
సురక్షితమైన త్రాగునీటి ఉపయోగించుకొని ప్రజలు ఆరోగ్యంగా జీవించాలన్న ఉద్దేశంతో భారతదేశం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన
హర్ ఘర్ జల్ లక్షసాధనకు గ్రామస్తులు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని యంగంపల్లి గ్రామ సర్పంచ్ వి. కొండల్ రావు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారము నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధిలోని యంగంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వి. కొండల్ రావు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీటిని పైపులైన్ ద్వారా అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న"హర్ ఘర్ జల్"కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి ప్రాముఖ్యత,నీటి సంరక్షణ,ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి కుళాయి కనెక్షన్ ద్వారా రోజూ తగినంత పరిమాణంలో నాణ్యమైన త్రాగునీటిని అందించడమే జల్ జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు మహిళలు,బాలికలు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులను తగ్గించడం కూడా ఈ పథకం ఉద్దేశమని వివరించారు.కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ ఇంజనీర్ గ్రామ ప్రజలతో జల ప్రతిజ్ఞ చేయించి,త్రాగునీటి వనరులను సంరక్షించడం,నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించడం,నీటి నాణ్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు అనంతరం వాటర్ ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యత పరీక్షలు స్వచ్ఛత ప్రమాణాలు,నీటి శుద్ధి ప్రక్రియల గురించి ప్రజలకు వివరించారు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ కోసం ప్రజలు తప్పనిసరిగా నీటిని మరిగించి చల్లార్చిన తరువాత మాత్రమే తాగాలని సూచించారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,నీటి నిల్వలను శుభ్రంగా నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,స్వచ్ఛమైన త్రాగునీటి వినియోగం,నీటి సంరక్షణ ప్రజారోగ్య పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యం,అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీ కార్యదర్శి నరసింహ,అంగన్వాడి టీచర్ సరస్వతి,వాటర్ ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది,గ్రామ పెద్దలు,మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులకు మువ్వల గజ్జలు పంపిణీ



**మల్దకల్ జూన్ 29(ప్రజా జ్యోతి):**
ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా పెద్దపల్లి గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి రైతులకు మువ్వల గజ్జలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ,రైతు సంక్షేమం,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,సకాలంలో వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ఏరువాక పండుగను గ్రామంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.రైతులు తమ ఎద్దులను అందంగా అలంకరించి,బసవన్నలతో గ్రామంలో సంప్రదాయ ఊరేగింపు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.ఊరేగింపులో పాల్గొన్న ప్రతి ఎద్దుల జతకు సర్పంచ్ మువ్వల గజ్జలను అందజేయగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీనరసింహ,వార్డు సభ్యులు శివ,వెంకటేశ్,సవారి,గ్రామ పెద్దలు శివన్న,ఉల్వ నర్సింలు నాయుడు, ఈశ్వరయ్య,శ్రీశైలం,పాల వెంకటేశ్,కురవ వెంకటేశ్,భీమేష్,మద్దిలేటి,రంగస్వామి, ప్రశాంత్,యువకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలి

### –జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్ కర్నూల్ : జూన్ 29 (ప్రజా జ్యోతి)**
జిల్లా ఎస్పీ పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలోభాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారుల నుండి 08 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్వీకరించి,ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 08 అర్జీలలో భూమికి సంబంధించివి 02,తగు న్యాయం సంబంధించిన 05,భార్యాభర్తల పంచాయతీ 1ఫిర్యాదులను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచనలు చేసారు.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ

### – ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన స్పందించి న్యాయం చేయాలని అధికారులకు ఆదేశాలు

**మహబూబ్‌నగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, మోసపూరిత వ్యవహారాలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, ప్రతి వినతిని నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల స్వభావాన్ని బట్టి వెంటనే విచారణ చేపట్టి నిర్దిష్ట గడువులో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం మా బాధ్యత. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.
ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. చట్టబద్ధమైన మార్గాల్లో ప్రజలు తమ సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### –డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

**నాగర్ కర్నూల్ : జూన్ 29 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాలమేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శారద హైస్కూల్ లో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గారు హాజరై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలు,ఆరోగ్య సమస్యలు
అక్రమ రవాణాపై ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా వారిని రక్షించి,భవిష్యత్తును కాపాడటం ముఖ్య
లక్ష్యం అన్నారు.మాదకద్రవ్యాలు వాడటం వల్ల మెదడు,గుండె మరియు ఇతర ముఖ్యమైన అవయవాలు దెబ్బతిని ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాముందని డ్రగ్స్ బానిసలైనవారిని ఆ వ్యసనం నుండి బయటపడేయడానికి కౌన్సెలింగ్, వైద్య సహాయం మరియు పునరావాస కేంద్రాల యొక్క ఆవశ్యకతను వివరించారు.డ్రగ్స్ అక్రమ రవాణావల్ల సమాజంలో నేరాలు పెరుగుతాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు,స్వచ్ఛందసంస్థలు కలిసి పనిచేయాలి అన్నారు.ప్రస్తుతం గంజాయి వినియోగం కూడా ఎక్కువ అయింది కాబట్టి విద్యార్థులు అందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రావ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా సోషల్ వర్క్ పట్టభద్రులనే నియమించాలి



**నారాయణపేట, ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల్లో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా సోషల్ వర్క్‌లో పీజీ (ఎంఎస్‌డబ్ల్యూ) పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ స్వాన్ ఇండియా (స్టేట్ సోషల్ వర్కర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం, బాలల హక్కుల పరిరక్షణ, బాలల సమస్యల పరిష్కారం వంటి బాధ్యతలను నిర్వహించేందుకు ప్రత్యేక నైపుణ్యం కలిగిన సోషల్ వర్క్‌లో పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు అత్యంత సమర్థులని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ బాధ్యతలను ప్రభుత్వ ఉపాధ్యాయులకు అప్పగించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసిందని, అయితే ఇప్పటికే బోధనా బాధ్యతలతో ఉన్న ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల విద్యా బోధనతో పాటు బాలల పరిరక్షణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా సోషల్ వర్క్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన ఎంఎస్‌డబ్ల్యూ పట్టభద్రులను నియమించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమన్వయకర్త శివాజీ, సోషల్ వర్కర్లు అశోక్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు.

### పూరి గుడిసెలను సందర్శించి లబ్ధిదారులను పరిశీలించిన తహసిల్దార్ ఖాజా మైనుద్దీన్.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలోని పూరి గుడిసెలలో నివసిస్తున్న ఏడు మంది నిరుపేద కుటుంబాలను తహసిల్దార్ ఖాజా మైనుద్దీన్ గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇంటి కలను సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పారదర్శకంగా ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు పరిస్థితిని స్వయంగా పరిశీలించి వారి వివరాలను నమోదు చేశారు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నియమబంధన ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి కావలి మహేష్ వార్డు సభ్యులు సుబ్రహ్మణ్యం చారి గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నారాయణపేట జిల్లా కేంద్రంలో పేరుకే జిల్లా లేబర్ ఆఫీస్ కార్మికులకు అందుబాటులేని ఏ ఎల్ ఓ



**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం( టి యు సి ఐ) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు డబ్బులు మంజూరై సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ అకౌంట్లో డబ్బులు జమ చేయలేదు. అదేవిధంగా లేబర్ గుర్తింపు కార్డుల కోసం మీ సేవలో ఆన్లైన్ చేసుకొని మూడు నెలలు గడుస్తున్నా గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. చెప్పులు అరిగేలా ఆఫీసు చుట్టూ తిరిగిన కార్మికుల సమస్యలు పట్టించుకునే నాథుడే లేడు పేరుకే జిల్లా లేబర్ ఆఫీసర్ నెలలు గడిచిన ఆఫీసుకు రాని ఏ ఎల్ ఓ ఉన్న జూనియర్ అసిస్టెంట్ అందుబాటులో లేకుంటాడు సమస్యల సుడిగుండంలో లేబర్ ఆఫీస్ అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయినా కార్మికులు ఈరోజు తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏ ఎల్ వో కు వినతి పత్రం ఇద్దామని పోతే సారు అందుబాటులో లేడు ఉన్న జూనియర్ అసిస్టెంట్ వారం ఒక్కసారి వచ్చి పాల్గొని పోతారు సారు వచ్చేదాకా రెండు గంటలు వెయిట్ చేసి వినతి పత్రం ఇచ్చాం ఇది నారాయణపేట లేబర్ ఆఫీస్ పరిస్థితి దేశంలో భవన నిర్మాణ రంగం వ్యవసాయ రంగం తర్వాత రెండవది మన రాష్ట్రంలో సుమారుగా 30 లక్షల మందికి పైగా జీవిస్తున్నారు వీరి కోసం 1996లో చట్టం వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో 2009 నుండి అమలు లోకి వచ్చింది. నిర్మాణ రంగా కార్మికుల యొక్క తెలివి చాలా అమూల్యమైనది దేశంలో తాజ్ మహల్, బాక్రానంగల్ కుతుబ్మినార్ నుండి రాష్ట్రంలో ఉన్న జూరాల ప్రాజెక్ట్, నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యామ్ ల వరకు వాటి నిర్మాణం లో శ్రమ చేసిన వారు భవన నిర్మాణ కార్మికులు కానీ అలాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలు కొనింటిని సహజ మరణం, ప్రమాద మరణం కు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రవేట్ ఇన్సూరెన్సు కంపెనీలకు ఇవ్వడానికి పునుకున్నారు వాటిని విరమించుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూనమని అన్నారు. సంక్షేమ బోర్డులో జమ అయిన నిర్మాణ కార్మికుల యొక్క డబ్బులను నిర్మాణ కార్మికుల కోసం మాత్రమే ఖర్చు చేయాలనీ సూచించారు. అదే విదంగా 2009 నుండి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా లో గుర్తింపు కార్డు తీసుకొని ఉన్నారు. సంక్షేమ పథకాలు కార్మికులకు అందడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికుల కు నిరాశకు గురవుతున్నారు. ఒకపక్క సంక్షేమ బోర్డులో కోట్లాది రూపాయలు ఉన్న డెత్, డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, కోసం అప్లై చేసుకున్న సంవత్సరాలు గడిచిన డబ్బులు అకౌంట్ లో జమ కావడం లేదు. ఈ సమస్యల వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని, కోరుతున్నాం సమస్యలు పరిష్కారం గానిచో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియ చేస్తున్నాము.

ఈ కార్యక్రమం లో టి బి ఓ సి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, కార్మికులు బాలప్ప, రఫియ బేగం, శివ, సలీం, జిందప్ప, హనుమంతు, నగేష్, దేవప్ప, అశోక్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మానవత్వాన్ని చాటిన మహా న్యూస్ విలేకరి కుటుంబం



**నారాయణపేట, ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**

మహా న్యూస్ నారాయణపేట జిల్లా విలేకరి కుమార్తె ఖుషి 9వ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు వినూత్నంగా వేడుకలు నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అనాథాశ్రమాన్ని, వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి బాలబాలికలు, వృద్ధులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనాథాశ్రమంలోని బాలబాలికలకు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు, బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం వారితో కాసేపు ఆప్యాయంగా గడుపుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వేడుకలను అవసరమైన వారికి సాయం చేసే విధంగా నిర్వహిస్తే మానవత్వం మరింత బలపడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారులు, వృద్ధులతో కలిసి పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని, ఆత్మసంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని అనాథాశ్రమం, వృద్ధాశ్రమ నిర్వాహకులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకుని, భవిష్యత్తులో కూడా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



## కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయాన్ని కేజీబీవీ పాఠశాలలో సందర్శించిన జిల్లా కలెక్టర్



**కొల్లాపూర్ జూన్ 29 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం లోని పెంట్లవెల్లి మండల కస్తూరిబాయి బాలికల విద్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్ సోమవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాల విద్యార్థినీలు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు ప్రభుత్వము మీకు అందిస్తున్న మెటీరియల్ సక్రమంగా ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్. పాఠశాల తరగతి గదులను విద్యార్థులతో నేరుగా పరిశీలించిన హాస్టల్ వసతి గదులు వంటశాల మరుగుదొడ్లను విద్యుత్తు పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ కార్పొరేటర్ స్థాయి విద్యతో సమానంగా ఉండాలని ఆ పాఠశాల సంబంధిత యజమాన్యాన్ని కి వివరించారు, విద్యార్థినీలకు అందించే భోజనం వసతిలో విద్య బోధనలో ఎలాంటి అవకతవకలు కానీ నిర్లక్ష్యం వహించిన తక్షణమే ఉపాధ్యాయులపై చర్య ఉంటుందని పాఠశాల యాజమాన్యానికి వివరించారు, పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో చర్చించిన కలెక్టర్ లోపాలను వెంటనే గుర్తించి యాజమాన్యం విద్యార్థులను ఆటంకాలు కలగకుండా చూడాలని పాఠశాల యాజమాన్యానికి వివరించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పెండింగ్లో ఉందని ప్రత్యేక అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడి నుండి జటప్రోలు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అదేవిధంగా కాంట్రాక్టర్లను అధికారులను త్వరగా స్కూలు పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పజెప్పాలని అధికారులకు కాంట్రాక్టర్లకు వివరించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు ఈ స్కూలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వంలో చేపట్టింది. రాష్ట్రంలో నలుమూలల నుండి ఎక్కడ చదువుకునే బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు ప్రభుత్వ పరంగా విద్య అన్ని వసతులు ఉంటాయని జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో. కొల్లాపూర్ ఆర్డీవో బాన్సీలాల్ పాఠశాల అధ్యాపకులు విద్యార్థినీలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో దూసుకుపోతున్న నర్వ మండలం

## బ్రిడ్జి భూమి పూజ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్

**నర్వ జోన్ 29 ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు. సోమవారం మక్తల్ నియోజకవర్గం :నర్వ మండలంలోని జక్కనపల్లి గ్రామంలో రూ.90 లక్షల వ్యయంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ శంకుస్థాపన చేశారు.

ఈ బ్రిడ్జి నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానుండగా, జక్కనపల్లి గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది

ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీసం చెన్నయ్య సాగర్ గారికి గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ డి. కృష్ణారెడ్డి గారు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల్పూ.జగన్మోహన్ రెడ్డి ,ణజు,ఉపేందర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ గుండ్రాతి అనిత ఉపసర్పంచ్ వాకిటి నరసింహ వివిధ గ్రామాల



సర్పంచులు, మండల ఉపాధ్యక్షులు శరణప్ప మండల ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామన్ గౌడ్ ,జనార్దన్ రెడ్డి నర్వ గ్రామ అధ్యక్షులు సద్దల ఆంజనేయ రెడ్డి ,బోయపాటి నరసింహ గారు,ముష్టిపల్లి శ్రీకాంత్మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ అక్రిడేషన్లు దక్కేవరకు పోరాటం

**-జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డుల కోసం పోరాటం**
**-ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ప్రమాద బీమా అందించాలి**
**-అక్రిడేషన్ కమిటీలో అనర్హులను గుర్తించి తొలగించాలి**
**-టి.యు.డబ్ల్యూ.జే రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్**

**నాగర్ కర్నూల్ : జూన్ 29 (ప్రజా జ్యోతి)**

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందే వరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143 ) పోరాడుతుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్,రాష్ట్ర నాయకుడు చందు నాయక్,జిల్లా అధ్యక్షుడు మునగాల చంద్రశేఖర్రావు అన్నారు.సోమవారం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అల్లంనారాయణ సారథ్యంలో జర్నలిస్టులపట్ల ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు,ఆర్టీసీ బస్సులలో స్టేట్ పాస్ సౌకర్యం, జిల్లా కేంద్రానికి సుమారు 80 కి.మీ దూరంలోని నల్లమల అటవీప్రాంతానికి చెందిన దోమలపెంట, మన్ననూర్ సెంటర్లకు అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,ప్రమాద బీమా సౌకర్యాలతో పాటు,జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజే (హెచ్ 143) నాయకత్వం పాటుపడిందని నాటి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించిందని వివరించారు.జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీలో యూనియన్ల నుంచి కాక గత కలెక్టర్ హయాంలో ఇన్చార్జి డిపిఆర్ఓ పర్యవేక్షణలో అనర్హులందరికి కమిటీలో సభ్యులుగా ప్రమోట్ చేసారనే ఆరోపణ లపై కమిటీ సభ్యుల అర్హతల పై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామని అన్నారు.మినిట్స్ పుస్తకాన్ని ట్యాంపరింగ్ చేసిన కమిటీ సభ్యులను గుర్తించి సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ఈ అంశంపై జిల్లా కలెక్టర్ సీరియస్గా ఉన్నట్టు వివరించారు.రాష్ట్రంతో పాటు జిల్లాలోని జర్నలిస్టులకు అర్హత ప్రకారం ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని,రాష్ట్రనాయకత్వం పిలుపుమేరకు కార్యాచరణను రూపొందించి ముందుకు సాగుతామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వైద్యం అందించే విధంగా ప్రభుత్వం పై వత్తిడి తీసుకొస్తామని,ప్రభుత్వ ఉద్యోగులకుసమానంగా కోటి రూపాయల ప్రమాద బీమాను జర్నలిస్టులకు అందించాలని ఈ అంశంపై కూడా కార్యాచరణతో ముందుకు





వెళ్తామన్నారు.ఒక్క పిలుపుతో వందలాదిమంది జర్నలిస్టులు కలెక్టర్ కార్యాలయానికి తరలి వచ్చారని జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం సాగిస్తామన్నారు. నల్లమలలోని మన్ననూర్ దోమలపెంట సెంటర్లకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో యూనియన్ జాతీయ,రాష్ట్ర నాయకులు జెమిని సురేష్,ఉమాశంకర్,మహమ్మద్ రవూఫ్, బండారు శ్రీనివాస్,వంగా శ్రీనివాస్ గౌడ్,శేఖరాచారియూనియన్ జిల్లా కార్యదర్శి రాజేష్,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం జిల్లా అధ్యక్షుడు అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఖానాపురం ప్రదీప్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు,ఉర్దూ జర్నలిస్టు సంఘం నాయకులు మౌలానా వకీల్ హుసామి,కేబుల్ టీవీ జర్నలిస్టుల నాయకులు శేఖర్ ఉన్నారు.

## డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిపై ప్రత్యేక గీతం ఆవిష్కరణ

వనపర్తి, జూన్ 29 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ప్రజా సేవా ప్రస్థానం, వనపర్తి అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రతిబింబిస్తూ రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. పెద్దమందడి మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, వనపర్తి మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్రాజ్ సమన్వయంతో కళాకారుడు చంద్రశేఖర్ ఆజాద్ ఈ గీతాన్ని రూపొందించారు. “వనపర్తి పొత్తిళ్లలో వేవిండో అడుగిలా...” అంటూ సాగిన ఈ పాటలో డాక్టర్ చిన్నారెడ్డి రాజకీయ ప్రస్థానం, ప్రజా సేవ, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా డాక్టర్ చిన్నారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, లోకేష్తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఓటరు జాబితా సవరణలో బీఆర్ఎస్ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి

**- నమోదు, మార్పులు, చేర్పులపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం**
**- పార్టీ జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్**



**వనపర్తి, జూన్ 29 (ప్రజాజ్యోతి):**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం చెన్నూర్, పోలికేపాడు గ్రామాల్లో మండల, జిల్లా నాయకులతో కలిసి పర్యటించిన వారు బూత్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు ప్రక్రియలో ప్రతి బూత్ ఏజెంట్ చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తిరుపతయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ జహంగీర్, తిరుపతి రెడ్డి, చెన్నూర్ గ్రామ సర్పంచ్ సురేష్, గ్రామ అధ్యక్షుడు, సంబంధిత గ్రామాల బీఎల్ఓలు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలువలతో విద్య.. ప్రతిభకు ప్రాధాన్యం”

**- నైతిక విలువలతో కూడిన విద్యతో భారతీయ సంస్కృతికి పెద్దపీట**
**- మెరిట్ విద్యార్థులకు ఉచిత విద్య, ఫీజుల్లో రాయితీలు**
**- నాణ్యమైన విద్యకు కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయం వేదిక**

**వనపర్తి, జూన్ 9 (ప్రజాజ్యోతి):**

నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న తమిళనాడులోని కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ)లో ప్రవేశాలపై సోమవారం వనపర్తిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. శ్రీ కంచి కామకోటి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1993లో స్థాపితమైన ఈ విశ్వవిద్యాలయం నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 70 శాతం మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత ఇంజినీరింగ్ విద్యతో పాటు హాస్టల్ ఫీజుల్లో రాయితీలు అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులను చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ విలువలతో కూడిన విద్యను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాలలో నాణ్యమైన శాఖాహార భోజనం, ప్రశాంతమైన విద్యా వాతావరణం, ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి కౌన్సెలింగ్ కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, జగిత్యాల, వరంగల్, పాల్వంచ, నంద్యాల, ఆదోని, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో జులై 1 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించిన వివరాల కోసం 96290 01144, 98496 58030 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్చాన్సలర్ ముళ్లపల్లి శ్రీనివాస్, ప్రిన్సిపల్ వెంకటరమణ, ఆర్యవైశ్య సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అయ్యగారు చంద్రశేఖర్ శర్మ, రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతరం అంతయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు

**నాగర్ కర్నూల్ జూన్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నేటి యువత సింగారం అంతయ్య ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలు నడవాలని వారు అన్నారు అచ్చంపేట పట్టణంలో అంతయ్య 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో నీ అంబేద్కర్ చౌరస్తాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మధు డివైఎఫ్ఐ జెండా ఊపి పట్టణంలో బైక్ ర్యాలీ మల్లంకుంట నుంచి ఎస్బిఐ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం దగ్గర సభ నిర్వహించడం జరిగింది ఈ సభకి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ శంకర్ అధ్యక్షత వహించారు అంతయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. నేటి యువశక్తి అందరూ కూడా అంతాయను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు ఉమ్మడి మహబూబ్నగర్జిల్లాలో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంతన్న పని చేశారని వారు గుర్తు చేశారు అనునిత్యం విద్యార్థులతో కలిసి విద్యార్థి సమస్యలతో పాటు యువజన రంగం సమస్యల పైన పోరాటం చేసిన గొప్ప యోధుడని వారు అన్నారు యువతరాన్ని కూడగట్టి ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేసిన ఘనత అంతయ్య కుఉందని వారు కొనియాడారు అంతన్న విద్యార్థి ఉద్యమం యువతరం ఉద్యమం నుంచి కూలి ప్రజా కార్మిక పోరాటాలు నిర్వహించారని



గుర్తు చేసుకున్నారు నేటి యువత ప్రజా సమస్యల పైన కాకుండా డ్రగ్స్ కు బానిసై తమ జీవితాన్ని కోల్పోతున్నారని వారు అన్నారు కన్న తల్లిదండ్రులకు కన్నీలే మిగిలిస్తున్నారని వారు అన్నారు యువతరం మత్తు కు బానిసై తమ నూరేళ్ల జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు నేటి యువతరం విద్యార్థి సమస్యలపై యువతర సమస్యలపై ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధన్ సైదులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్ డివైఎఫ్ఐ నాయకులు రాము శంకర్ రమేష్ నాయక్ రవి నాయక్ తరుణ్ జంగయ్య వెంకటయ్య సురేష్ కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధేపల్లి పీఏసీఎస్‌లో ఘనంగా సహకార పతాకావిష్కరణ

### రైతుల సంక్షేమం -- సహకార సంఘాల అభివృద్ధే ధ్యేయం : అధ్యక్షుడు పాలెం సుదర్శన్ గౌడ్

**జడ్చర్ల, జూన్ 29 (ప్రజా జ్యోతి ):**

అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని బాధేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం సహకార పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు పాలెం సుదర్శన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సహకార పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార రంగం వెన్నెముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన సేవలు, వ్యవసాయ అవసరాలకు సకాలంలో రుణాలు, ఎరువులు, ఇతర ఇన్‌పుట్లు అందించడం సహకార సంఘాల ప్రధాన బాధ్యత అని అన్నారు. రైతుల సంక్షేమం, సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం పాలకవర్గం, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. సహకార సంఘాల ద్వారా పారదర్శకంగా సేవలు అందిస్తూ రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నామని, సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సంఘాన్ని




మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు జీవన్ గుండప్ప, ధీపతి మంగమ్మ, పి. లక్ష్మమ్మ, హాతీరామ్ నాయక్, అల్లాపురం నర్సింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలిక్ షాకీర్, మాజీ ఎంపీపీ నిత్యానందం, గోప్లాపూర్ యాదయ్య, అశోక్ యాదవ్, గుండు వెంకటేష్, సుంకసారి రమేష్, శాగంటి రఘు, తుంగ రఘు తదితర ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పతాకావిష్కరణ అనంతరం సహకార స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తూ రైతుల సంక్షేమం, సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.

# అక్రమ నియామకంపై జీటీఏ గళమెత్తింది

### ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పోస్టు రద్దు చేయాలి -- ప్రభుత్వ ఉపాధ్యాయుడితోనే భర్తీ చేయాలని డిమాండ్

మహబూబ్‌నగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నియామకంలో ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థాన తీర్పులను విస్మరించి అక్రమంగా నియామకం చేపట్టారని ఆరోపిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రస్తుతం కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్న ఎం. శివయ్య నియామకాన్ని తక్షణమే రద్దు చేసి, ప్రభుత్వ యాజమాన్యంలోని అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్‌ను ఆ స్థానంలో నియమించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జీటీఏ జిల్లా నాయకులు కె. నాగరాజు, సాజిద్ హుస్సేన్, రఘురాం రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నియామకం ప్రభుత్వ నిబంధనలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. అర్హత ప్రమాణాలను పక్కనపెట్టి నియామకం చేపట్టడం వల్ల ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లు అందుబాటులో ఉన్నప్పటికీ వారిని విస్మరించి నియామకం చేయడం అనుమానాలకు తావిస్తోందని సంఘం నాయకులు విమర్శించారు. నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా నియమితులైన అధికారిని వెంటనే తొలగించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయునితోనే కోఆర్డినేటర్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ అంశంపై చట్టపరమైన పోరాటంతో పాటు ఉద్యమ కార్యాచరణను కూడా చేపడతామని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం హెచ్చరించింది.



## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

### రెండు చుక్కలు.. జీవితాంతం రక్షణ కవచం : హాఫీజ్ ఉర్ రహమాన్



**జడ్చర్ల, జూన్ 29 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఓల్డ్ బజార్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కో- కన్వీనర్ హాఫీజ్ ఉర్ రహమాన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాఫీజ్ ఉర్ రహమాన్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. "రెండు చుక్కలు... జీవితాంతం రక్షణ" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని, పోలియో చుక్కలు చిన్నారులకు శాశ్వత రక్షణ కవచంలా నిలుస్తాయని అన్నారు. పోలియో రహిత భారతదేశం లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన తెలంగాణ, సుస్థిరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్.పీ. సుల్తానా, ఆశా వర్కర్లు ఎస్. చంద్రకళ, కే. లక్ష్మీదేవి, సావిత్రి, మహమ్మద్ ఫరీద్, సయ్యద్ సుల్తాన్, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జడ్చర్లలో నేడు బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

### – ముఖ్య అతిథిగా హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జడ్చర్ల, జూన్ 29 (ప్రజా జ్యోతి ):**



జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల కోసం ఈ నెల 30న జడ్చర్లలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. జడ్చర్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ )ప్రక్రియపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించనున్నారు. అలాగే రానున్న రాజకీయ, సంస్థాగత కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి బూత్ లెవల్ ఏజెంట్లు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

సమావేశ వివరాలు:

– తేదీ: 30-06-2026- స్థలం: వాసవి కళ్యాణ మండపం, కల్వకుర్తి రోడ్, జడ్చర్ల- సమయం: ఉదయం 10:00 గంటలకు జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు అందరూ తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఎగ్జిబిషన్ను పరిశీలించిన మైనార్టీ శాఖ కమిషనర్ షఫీ ఉల్లా





**నాగర్ కర్నూల్ జూన్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99

రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వివిధ శాఖలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే ఫోటో ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ బి. షఫీయుల్ల సోమవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి ఆయన జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోని తొమ్మిది ప్రధాన అంశాల కింద జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఛాయాచిత్రాలను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. వివిధ శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, సాధించిన పురోగతిని ప్రతిబింబించే ఫోటోలను ఆసక్తిగా పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బి. షఫీయుల్ల, ఆయా శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లాలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, సాధించిన ఫలితాలను రాష్ట్ర కార్యదర్శికి వివరించారు. ప్రతి శాఖ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కూడా ప్రదర్శనను పరిశీలించి, శాఖల సమన్వయంతో నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంలో ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో జిల్లాలో సాధించిన పురోగతిని ఛాయాచిత్రం ప్రదర్శనరూపంలో ఆవిష్కరిస్తూ సందర్శకులను ఆకట్టుకుంది.

## ఎన్యూమరేషన్ పత్రాలు పూరించి ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేర్లు ఉండవు

### – జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**

ఓటరు జాబితాల కచ్చితత్వం కోసం చేపట్టనున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎస్. ఐ.ఆర్ ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...

ఈ నెల 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరించనున్నట్లు ఆమె తెలిపారు. జూలై 31 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తారని, ఆ తర్వాత సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలను పరిష్కరించి అక్టోబర్ 1 న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ నెల 25 నుంచి బీ ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నారని, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫామ్ -6 అందజేస్తున్నారని, ఆయా పత్రాలను ఓటర్లు పూరించి మళ్ళీ బీఎల్ వో లకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపి బీఎల్ వో లకు ఇస్తేనే ఓటరు జాబితాలో ఉంటారని, ఇవ్వకపోతే ఓటరు జాబితాలో ఉండరని ఆమె స్పష్టం చేశారు, ఇక నుంచి ప్రతీ మంగళ వారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఉంటుందని,తర్వాత ఏ ఈ ఆర్ వో స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ తమ బూత్ స్థాయి ఏజెంట్లు బి ఎల్ వో లకు సహకరించే విధంగా చూడాలని ఆమె సూచించారు. వారానికి ఒకసారి నిర్వహించే సమావేశానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కు సంబంధించి అనుమానాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయ్యాక అన్ మ్యాపింగ్ కేసుల విచారణ జరుగుతుందన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించబడదని కంగారు పడాల్సిన అవసరం లేదని, తీసుకున్న ఎన్యూమరేషన్ పత్రాలను కచ్చితంగా పూరించి ఇవ్వాలన్నారు. ఇవ్వకపోతే మాత్రం ఓటరు జాబితాలో వాళ్ళ పేర్లు ఉండవు అని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్ వో రాజేశ్వరి ,సీ సెక్షన్ అధికారిని జయసుధ , వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగులపల్లి తండాకు బస్సు సౌకర్యం లేదు

**కొల్లాపూర్ జూన్ 29 ప్రజా జ్యోతి**

నాగులపల్లి తాండ కు వచ్చే బస్సు కొల్లాపూర్ టు హైదరాబాద్ వెళ్లే బస్సు వారానికి ఒకసారి వస్తూ చెట్టు అడ్డముంబిది రోడ్డు బాగోలేదు అంటే ఎత్తం గట్టు మట్టు నుంచి తాండ టు నాగులపల్లి ఊరికి లైన్ క్లియర్ చేసి ఇచ్చాము. అడ్డమైన చెట్లున్నాను తొలగిస్తూ అన్ని క్లియర్ చేపిస్తే కూడా ఒక టైమింగ్ అంటూ బస్సును రెగ్యులర్గా నడపడం లేదు, ఈ బస్సు తాండకు రాకపోవడం వల్ల వలస వెళ్తున్న నాగులపల్లి తాండ వాసులు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా దీన్ని ఏ అధికారులు పట్టించుకోవడం లేదు, దయచేసి ఈ రెండు మూడు రోజుల్లో బస్సు రెగ్యులర్ గా రాకపోతే బస్సు డిపో ముందు కూర్చొని మతాండవాసులంతా వచ్చి ధర్నా చేస్తాము. అప్పుడైనా ఎవరైనా అధికారులు స్పందిస్తారేమో చూస్తాము అంటే తాండవాసులకు బస్సు ఎప్పటికీ జీవితంలో అవసరం లేదని ఇలా చేస్తున్నారా. ఎందుకంటే మా పుట్టుక నుంచి మా తాండకు బస్సు సౌకర్యం లేదు, ఇప్పుడు ఉన్నా ఈ జనరేషన్లో కూడా మాకు బస్సు లేదంటే సిగ్గుచేటు అనిపిస్తుంది లేకపోతే మేము ట్రాక్టర్లు ట్రాక్టర్లు నింపుకొని వచ్చి డిపో ముందుల ధర్నా చేసే అవకాశం ఉందని. కార్యక్రమంలో. సర్పంచ్ రాములు నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



### జాజాపూర్ లో ఘనంగా ఏరువాక పండుగ ఉత్సవాలు



**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో ఏరువాక పండుగ ఉత్సవాలు ఎంతో అత్యంత వైభవంగా కొనసాగాయి. ఏరువాక పండుగ సందర్భంగా ఆనవాయితీగా కీర్తిశేషులు గవినోళ్ల నాగిరెడ్డి వారి కుమారుల ఆధ్వర్యంలో ఏరువాక పండుగ సోమవారం కన్నుల పండుగగా కొనసాగింది ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఏరువాక పండుగ గ్రామంలో రైతులతో కలిసి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అంతేకాకుండా తమ తండ్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరువాక పండుగను తమ ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో మా అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు గ్రామంలో ప్రతి సంవత్సరం ఏరువాక పండుగను తమ కుటుంబం నుండి నిర్వహించడం తమ తాత ముత్తాతల నుండి ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు ఈ పండుగ ఉత్సవాల్లో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ కుమ్మరి లక్ష్మణ్ గ్రామస్తులు బొంబాయి రాములు శ్రీధర్ రెడ్డి వడ్ల గోవిందు రవికుమార్ అలీ షేర్ శాంతి కుమార్ బాల గారి నరసింహులు నవీన్ గౌడ్ రమేష్ గౌడ్ సురేష్ నాతోపాటు తదితరులు పాల్గొన్నారు

### రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్ : జూన్ 29 (ప్రజా జ్యోతి)**

జేష్ట మాసం ఏరువాక పౌర్ణమి సందర్భంగా నాగర్ కర్నూలు పట్టణం జిల్లాని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు రామాలయ అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్‌సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.సూక్ష్మంలో మోక్షమార్గం ప్రతిఒక్కరు శక్తికొలది స్వామివారిపూజించాలన్నారు.అనంతరం తీర్థప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనంచేసి అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సామూహిక అన్నప్రసాద పంపిణీ చేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు అర్థం రవీందర్,మల్లేష్,మన్నెపురెడ్డి,గొల్ల రాంలు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

### -దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు శ్రీశైలం

**నాగర్ కర్నూల్ : 29 జూన్ (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల సమస్యలు మరియు జిల్లాలోని దివ్యాంగుల కమిటీ హాల్ నిర్మాణంకు చేపట్టాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నారం దాస్ శ్రీశైలం కలెక్టర్ కు వినతి పత్రంను ఇచ్చారు.నిరుద్యోగ వికలాంగుల సమస్యలు పరిష్కరించుటకు మరియు వారి వినతులను వినుటకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.అందుకు స్పందించిన కలెక్టర్ జులై 14న, దివ్యాంగుల సమస్యలపై సమావేశం నిర్వహించి దివ్యాంగు వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరశు రాములు,మండల అధ్యక్షుడు మంతటి శేఖర్,తాడూరు మండల అధ్యక్షులు కొప్పునూరు సైదులు,బిజినపల్లి అధ్యక్షులు ఎద్దుల వెంకటస్వామి,షేరీ కాశన్న, కృష్ణాజి,వడ్డేమాన్ రాజేష్,రామ్మోహన్,నరేష్, అంజి రెడ్డి,ఆంజనేయులు పాల్గొన్నారు.



# ఎన్యూమరేషన్ ఫారం సమర్పిస్తేనే ఓటరు జాబితాలో పేరు నమోదు

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి- నిర్లక్ష్య తహసీల్దారులపై చర్యలు:కలెక్టర్

**గద్వాల జూన్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సమర్పించినప్పుడే వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదవుతాయని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు,ఎన్నికల అధికారులు,సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) స్వయంగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని,ఈ బాధ్యతలను ఇతరులకు అప్పగించడం తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణిస్తామని హెచ్చరించారు. సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ బీఎల్‌వోల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు.ఓటర్లకు సహాయంగా ఏర్పాటు చేసిన 1950 ఓటర్ హెల్ప్‌లైన్,కలెక్టరేట్,ఈఆర్వో కార్యాలయాల్లోని హెల్ప్‌డెస్కుల వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.బీఎల్‌వోలు ఎన్నికల సంఘం అందజేసిన టీ-షర్ట్,క్యాప్,ఐడీ కార్డు,బ్యాగ్ ధరించి విధులు నిర్వహించాలని,ప్రజలతో మర్యాదగా,సహనంతో వ్యవహరించాలని సీఈఓ సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ,సేకరణ,ఓటరు అవగాహన కార్యక్రమాలు,అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలకు సంబంధించిన ఫొటోలు,వీడియోలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.గద్వాల ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ,ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని వేగవంతం చేయాలని సూచించారు.ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని,వెంటనే వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.ప్రతి బుధవారం బీఎల్‌వోలు,బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహించి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.తహసీల్దారులు తమ మండలాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని,చిన్నచిన్న సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ప్రజలు కలెక్టరేట్‌కు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు.అర్హులైన కుటుంబాలు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రేషన్ దుకాణాలను తరచూ తనిఖీ చేయాలని సూచించారు.టాస్క్‌ఫోర్స్ బృందాలతో కలిసి ఎరువులు,విత్తనాల దుకాణాలపై నిఘా ఉంచాలని,గ్రామాల రీ-సర్వే కోసం అవసరమైన లైసెన్స్ సర్వేయర్లను గుర్తించాలని ఆదేశించారు.ప్రతి మండలానికి విపత్తు నిర్వహణ కార్యాచరణ ప్రణాళిక (డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్) సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే తహసీల్దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు,ఎన్నికల విభాగం అధికారి మంజుల,వివిధ మండలాల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.




## వర్షాకాలంలో తాగునీరు, పారిశుద్ధ్యం, ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి

### హైకోర్టు కేసుల సమాచారాన్ని ముందుగానే అందించాలి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో):
వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణకు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఆహార భద్రత అంశాలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం నిర్వహించిన జిల్లా వాటర్ అండ్ శానిటేషన్, ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విద్యా, వైద్య సంస్థల్లో స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాలను ఎంపీడీవోలు కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్లు ఓపెన్ డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేయిస్తూ, రానున్న మూడు నెలల పాటు పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.
వర్షాలకు మధ్య విరామం కారణంగా దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొంటూ, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే 'డ్రై డే' కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రత్యేక అధికారులు కూడా వాటిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
హైకోర్టులో జిల్లా కలెక్టర్ పార్టీగా ఉన్న కేసులకు సంబంధించిన సమాచారాన్ని చివరి నిమిషంలో కాకుండా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. కేసుల వివరాలను ఆలస్యం చేయకుండా సంబంధిత విభాగాల ద్వారా సమర్పించాలని స్పష్టం చేశారు.
ఆహార భద్రత అంశంపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని పేర్కొన్న కలెక్టర్, హాస్టళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, గడువు ముగిసిన ఆహార పదార్థాల వినియోగం, మాంసాహార నాణ్యతపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపుతున్నట్లు తెలిపారు. సంక్షేమ శాఖల అధికారులు, హాస్టల్ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమన్వయంగా పనిచేయాలని, గ్రామపంచాయతీ అధికారులు, కార్యదర్శులు తమ పరిధిలోని చిన్న హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల చోటుచేసుకున్న కలుషిత ఆహార ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో ఆహార భద్రత, పరిశుభ్రతపై మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న మూడు నుంచి నాలుగు నెలలు అత్యంత కీలకమని, ప్రతి ఇంటిలో వంటగది పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (శిక్షణ) సాయి శివాని, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, డీఆర్వో ఎ. నిర్మల, జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జయాబాయి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపేట బస్టాండ్లో పోలియో చుక్కల కార్యక్రమం



**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో రెండవ రోజు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు ఏఎన్ఎం రామేశ్వరి, బస్టాండ్ లోని ప్రయాణికుల దగ్గర ఉన్న చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరిగింది, కచ్చితంగా బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు, తరం ఎంతమందికి వేశారు అనే లిస్టు ని పరిశీలించారు, కార్యక్రమంలో అన్నమ్మ ,శాలిని , నవనీత, నవీనలు పాల్గొన్నారు

## ఆర్డీవోలో లీగల్ ఎయిడ్ క్లినిక్ తనిఖీ

### - చీఫ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్




**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నారాయణపేట సెక్రటరీ ఆదేశాల మేరకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్ ఆర్డీవో కార్యాలయంలోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదుదారులు ఇచ్చిన వివిధ దరఖాస్తులను పరిశీలించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ పనితీరును విశ్లేషించారు. అనంతరం 15100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందించే ఉచిత న్యాయ సలహాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్యానెల్ అడ్వకేట్ క్రాంతి కుమార్, పారా లీగల్ వాలంటీర్ రూపిక పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా వైభవంగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామివారి కల్యాణోత్సవం

**మల్దకల్ జూన్ 29(ప్రజా జ్యోతి):**
ఆదిశిలా క్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో,కనులపండువగా నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు,ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కల్యాణ మండపంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాస స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచారి,రవి,శశాంకదాస్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం కల్యాణోత్సవానికి దాతలుగా పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు,తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరావు,బాబురావు,వాల్మీకి పూజారులు, పొందారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## – ప్రజావాణిలో 137 వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో):**
ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి సమస్యలను ఓర్పుతో విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి అర్జిదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్, ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన ఫైళ్లను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో ఫైళ్ల కదలిక నిరంతరంగా కొనసాగాలని, ప్రజావాణి దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదులు, గ్రీవెన్స్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం సాధ్యం కాని సమస్యల విషయంలో అందుకు గల కారణాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. జూలై 1న నిర్వహించనున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో పోలీసు, వైద్య,



పౌరసరఫరాలు, హౌసింగ్, మున్సిపల్, విద్యుత్, ఉపాధి, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉదయం 10.30 గంటలకు సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీసు, విద్యుత్, విద్య, వైద్యం, అటవీ, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 137 వినతులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (శిక్షణ) సాయి శివాని, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, డీఆర్వో ఎ. నిర్మల, జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణికి 62 దరఖాస్తులు

## – ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ జూన్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే లక్ష్యంతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రదాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై భూ సమస్యలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, రెవెన్యూ, సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఆరోగ్య సేవలు తదితర అంశాలపై తమ సమస్యలను లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా



వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఒక సమర్థ వేదికగా నిలుస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్,జిల్లా రెవెన్యూ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొని ప్రజల నుంచి అందిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖలకు ఆన్లైన్ ద్వారా పంపించారు.

# అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి,

**కొల్లాపూర్ జూన్ 29 ప్రజా జ్యోతి**
రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్ లకు ఉచిత ప్రయాణం కల్పించాలి కొల్లాపూర్ నియోజక వర్గ టియుడబ్ల్యూజే ఐజేయు నియోజకవర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోల్గం.వెంకటస్వామి.
కొల్లాపూర్ నియోజక వర్గంలో వివిధ పత్రికలలో మరియు మీడియా చానల్స్ లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే నూతన అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కొల్లాపూర్ నియోజక వర్గ టియుడబ్ల్యూజే ఐజేయు నియోజకవర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోల్గం.వెంకటస్వామి డిమాండ్ చేశారు. అనంతరం కొల్లాపూర్ నియోజక వర్గ టియుడబ్ల్యూజే ఐజేయు నియోజకవర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోల్గం. వెంకటస్వామి లు మాట్లాడుతు
252 జీఓ తో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మరియు నియోజకవర్గ జర్నలిస్టులకు ఒకే తరహాలో కార్డులు మంజూరు చేయడం దారుణమన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కేవలం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వరకే పరిమితం చేస్తూ అధికారులు బస్ పాస్ లు జరిచేస్తున్నారు.గతంలో నియోజకవర్గ రిపోర్టర్లకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాతో పాటు వన్ బై థర్డ్ బస్సు పాస్ రవాణా సౌకర్యం ఉండేది.ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన జీఓ తో మండలంలో పనిచేసే జర్నలిస్టులకు నియోజకవర్గ కేంద్రంలో పనిచేసే జర్నలిస్టులకు ఒకే మాదిరిగా అధికారులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వరకే పరిమితం చేస్తూ బస్సు పాసులు జారీ చేస్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఇటు అధికారులకు ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉంటూ పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వసతి కల్పించిందని అలాగే అర్హత కలిగిన అక్రిడేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో అన్ని సర్వీసులలో ఉచిత ప్రయాణం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



# గద్వాల చేనేత సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

**గద్వాల జూన్ 29(ప్రజా జ్యోతి):**
గద్వాల చేనేత సహకార సంఘం లిమిటెడ్ (రిజి.నెం.20437) పాలకవర్గ సభ్యుల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల నోటీసును జారీ చేసినట్లు ఎన్నికల అధికారి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేయగా, ఎన్నికల అధికారిగా ఎం.మహేష్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం (జూన్ 29) ఎన్నికల నోటీసును అధికారికంగా జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ జూలై 2 నుంచి 4వ,తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు.అనంతరం ఎన్నికల ప్రక్రియలో భాగంగా జూలై 10వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల పూర్తి షెడ్యూల్‌తో పాటు ఎన్నికల నోటీసును గద్వాల వేదానగర్‌లోని చేనేత సహకార సంఘం కార్యాలయ భవనంలో ప్రదర్శించినట్లు ఎన్నికల అధికారి ఎం.మహేష్ తెలిపారు.

# ప్రజావాణికి 23 ఫిర్యాదులు



**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 23 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో , డి.ఆర్.ఓ.రాజేశ్వరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ నీ కలిసిన ఆఫీస్ సూపరింటెండెంట్

**నారాయణపేట ప్రతినిధి జూన్ 29 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లో నూతన ఆఫీస్ సూపరింటెండెంట్‌గా శ్యామ్ సుందర్ రాజు ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నేడు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.
శ్యామ్ సుందర్ రాజు తెలంగాణ స్పెషల్ పోలీస్ ( టి జి ఎస్ పి) 10వ బెటాలియన్ నుంచి బదిలీపై నారాయణపేట జిల్లా డీపీఓ కార్యాలయానికి వచ్చారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఐపీఎస్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా పోలీసు శాఖ పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని సూచించారు.
కాగా, ఇంతకుముందు నారాయణపేట జిల్లా డీపీఓ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన శంకర్ లాల్ బదిలీపై తెలంగాణ స్పెషల్ పోలీస్ ( టి జి ఎస్ పి) 10వ బెటాలియన్‌కు వెళ్లారు.

